# అక్రమ ఇసుక రవాణా చేయకండి-జేసీ

తాడిపత్రి,తాడిపత్రి నియోజకవర్గంలో 25 మంది అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని, ఇసుక అక్రమంగా రవాణా చేస్తూ తనకు దూరం కావద్దంటూ అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి హాట్ కామెంట్స్ చేసారు. తాడిపత్రి నియోజకవర్గంలో ఇసుక అక్రమంగా 25 మంది రవాణా చేస్తున్నారని వారికి దయచేసి చెబుతున్నానని ఇసుక అక్రమ రవాణా మానుకోవాలని అయన హెచ్చరించారు. గతంలో అక్రమ ఇసుక అరికట్టేందుకు ట్రిబ్యునల్, హైకోర్టు సుప్రీంకోర్టుకు వెళ్లిన ప్రయోజనం లేదన్నారు. నాకోసం ఐదు సంవత్సరాలు కష్టపడ్డారని, ఇసుక అక్రమ రవాణా చేసి నాకు దూరం కావొద్దన్నారు. ఇసుక అవసరమైతే మున్సిపాలిటీ ద్వారా రవాణా చేస్తామన్నారు. ఇసుక ఎట్లా అమ్మాలో నాకు బాగా తెలుసన్నారు.


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 28-08-2024 సంపుటి : 06 సంచిక : 339 పేజీలు : 8 వెల : రూ


# నేడు ఏపీ మంత్రి వర్గ సమావేశం..

### నోట్స్ లేకుండా ఈ-ట్యాబ్‌లతో నిర్వహణ



అమరావతిఆగష్టు 27 ఆంధ్రప్రదేశ్‌మంత్రి వర్గ సమావేశం బుధవారం జరుగనుంది. సచివాలయంలోని సీఎం చాంబర్‌లో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలుపనుంది . ఈసారి మంత్రి వర్గ సమావేశం పేపర్‌లెస్‌తో జరుగనుండడం విశేషం. గతంలో సమావేశానికి వచ్చే మంత్రులకు నోట్ అందజేసి నిర్వహించేవారు.దానికి భిన్నంగా రేపు జరుగనున్న సమావేశంలో అజెండా మొదలుకుని నోట్స్ వరకు ఈ-ట్యాబ్(లు మంత్రులకు అందజేయనున్నారు. ఇప్పటికే ట్యాబ్‌ల వాడకంపై సచివాలయ అధికారులు మంత్రులకు, వ్యక్తిగత కార్యదర్శులకు శిక్షణ ఇచ్చింది.2014-19 వరకుటీడీపీ హయాంలోనూ ఈ కేబినెట్ ద్వారా సమావేశాలనునిర్వహించి నవిషయంతెలిసిందే.వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిన మూలాన పడేసి సమావేశాలను నిర్వహించింది.

# ఉక్రెయిన్ ట్రిప్ గురించి పుతిన్‌తో మాట్లాడిన మోదీ



న్యూఢిల్లీ: ఆగష్టు 27 రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఇవాళ ప్రధాని మోదీ(ఖఓ ఓనీటతి) ఫోన్‌లో మాట్లాడారు. ఇటీవల ఉక్రెయిన్‌లో పర్యటించిన అంశాన్ని ఆయన ప్రస్తావించారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య ఉన్న యుద్ధ వాతావరణాన్ని తగ్గించేందుకు కృషి చేస్తున్నామని పుతిన్‌తో మోదీ తెలిపారు. శాంతియుతంగా ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఈ విషయాన్ని తెలిపారు. రెండు దేశాల మధ్య ప్రత్యేక, వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు గురించి మాట్లాడుకున్నట్లు మోదీ తెలిపారు. ఉక్రెయిన్ వెళ్లి వచ్చిన విషయాన్ని సోమవారం అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తోనూ మోదీ చర్చించారు. చర్చలు, సంప్రదింపుల ద్వారా శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు మోదీ తెలిపారు.

# ఎంఎల్‌సి కవితకు బెయిల్




ఢిల్లీ ఆగష్టు 27 ( మద్యం పాలసీ కేసులో బిఆర్‌ఎస్‌ఎంఎల్‌సికవితకుబెయిల్ మంజూరైంది. ఇడి,సిబిఐకేసుల్లో కవితకుసుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది.కవితబెయిల్‌కు మూడు ప్రధానమైన కారణాలను కోర్టు తెలిపింది. తుది ఛార్జిషీట్‌ను సిబిఐ దాఖలు చేయగా ఇడి దర్యాప్తు పూర్తి చేసిందని వివరించింది. నిందితురాలు జైలులో ఉండాల్సిన అవసరం లేదని, అందుకే కవితకు బెయిల్ మంజూరు చేస్తున్నామని, మహిళగా కూడా పరిగణించాల్సిన అవసరం ఉందని కోర్టు తెలిపింది. ఇడి, సిబిఐ కేసుల్లో పది లక్షల చొప్పున బాండ్లు సమర్పించాలనిచెప్పింది. ఢిల్లీ మద్యంపాలసీ కేసులో కవిత ఆరోపణ లు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. మార్చి 15న ఎంఎల్‌సి కవితను ఇడి అధికారులుఅరెస్టు చేశారు. ఐదు నెలలగా ఆమె తిహార్ జైలులో ఉన్నారు.

# అన్న క్యాంటీన్లపై వైకాపా దుష్ప్రచారం

### సోషల్ మీడియా ప్రచారంపై మండిపడ్డ మంత్రి లోకేశ్




అమరావతి, (ఆగష్టు 27 :తణుకు అన్న క్యాంటీన్‌లో ప్లేట్ల అంశంపై వైసీపీ విష ప్రచారం చేస్తోందని మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. చేతులు కడిగే సింక్‌లో తినే ప్లేట్లు పడేసింది వైసీపీ మూకలే అని అన్నారు. విషప్రచారం చేసేందుకే సైకో బ్యాచ్ ఈ పనిచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతులు కడిగే స్థలంలో వైసీపీ మూకలు అన్నం ప్లేట్లు వేసి వీడియో తీశారన్నారు. సింక్‌లో ఉన్న ప్లేట్లు తీస్తుంటే.. వాటిపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. శుభ్రం చేయని ప్లేట్లను వాడుతున్నారంటూ విమర్శిస్తున్నారని మండిపడ్డారు. అన్న క్యాంటీన్లపై సైకో జగన్ విషం చిమ్మటం కొనసాగిస్తూనే ఉన్నారంటూ లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. తణుకు అన్న క్యాంటీన్లో మురికి నీటితో ప్లేట్లను శుభ్రం చేస్తున్నారంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. మురికి నీటితోనే శుభ్రం చేసి.. అందులోనే భోజనాన్ని వడ్డిస్తున్నారంటూ ఓ వ్యక్తి చెబుతున్నట్లుగా వీడియోలో ఉంది. దీంతో వైసీపీ శ్రేణులు ఆ వీడియోను వైరల్ చేయడంతో పాటు ప్రభుత్వం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తున్న పరిస్థితి. అయితే వైసీపీ మూకలే ఇలాంటి విష ప్రచారాలు చేస్తోందని మంత్రి లోకేష్ దుయ్యబట్టారు. చేతులు కడిగే సింక్‌లో తినే ప్లేట్లు వేసింది వైసీపీ శ్రేణులే అని మంత్రి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తణుకు అన్నక్యాంటీన్ వీడియో గురించి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆరా తీశారు. అన్న క్యాంటీన్‌లో శుభ్రత విషయంపై హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు, అధికారుల అడిగి వివరాలు తెలుసుకున్నారు. అయితే అన్న క్యాంటీన్‌లో అపరిశుభ్రతకు తావు లేదని.. మురికి నీటిలో ప్లేట్లు శుభ్రం చేస్తున్నారన్న వార్త అవాస్తమవి వారు స్పష్టం చేశారు. ఎక్కువ మంది రావడంతో డస్ట్‌బిన్‌కు బదులుగా చేతులు కడిగే సింగ్ వద్ద ప్లేట్లు పెట్టారని అధికారులు తెలిపారు. ఆ వీడియో అంత అబద్ధమని హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధులు, అధికారులు తేల్చిచెప్పారు. కాగా...పేదవాడికి తక్కువ ధరకే అన్నం పెట్టాలనే ఉద్దేశంలో టీడీపీ ప్రభుత్వం అన్న క్యాంటీన్లను శ్రీకారం చుట్టింది. టీడీపీ హాయంలో సాఫీగా అన్న క్యాంటీన్లు.. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక అన్నీ మూతపడ్డాయి. కొన్నింటిని సచివాలయాలుగాను, కొన్నింటిని ఇతర శాఖల కార్యాలయాలుగా మార్చి వేశారు. తిరిగి మరోసారి భారీ విజయంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం చేశారు. ఈనెలలోనే పండుగ వాతావరణంలో అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవాలు జరిగాయి. ఆకలి తీరుస్తోంది అన్న క్యాంటీన్. అలాగే అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం భారీగా విరాళాలు ఇచ్చేందుకు చాలా మంది ముందుకు వస్తున్నారు.

# ఏపీలో పోలింగ్‌శాతం పెరుగుదలపై ఎన్నికల సంఘానికి వైసీపీ మరోసారి ఫిర్యాదు




అమరావతి ఆగష్టు 27 (ఆంధ్రరేఖ. ప్రతినిధి): ఏపీలో మూడు నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్‌శాతం పెరుగుదలపై వైసీపీ మరోసారి ఎన్ని కల సంఘానికి ఫిర్యాదు చేసింది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు మేరుగ నాగార్జున, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తదితరు లు సీఈవోను కలిసి వినతిపత్రం అందజే శారు .ఈ సందర్భంగా అంబటి మీడి యా మాట్లాడుతూ వైసీపీ అనుమానా లు ఈసీ నివృత్తి చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తమకు ఎన్నికల ఫలితాలపై మొదటి నుంచి అనుమానం ఉందని, ఓట్ ఫర్ డెమోక్రసీ అనే స్వచ్ఛంద సంస్థ కూడా తాజాగా అనుమానాలు చేసిందని గుర్తు చేశారు. ఈవీఎం యంత్రాల్లో ఎన్ని ఓట్లు పడ్డాయో వీవీ ప్యాట్ లో కూడా అంతే సంఖ్యను చూపించాల్సి ఉండగా ఏపీలో ఆ విధంగా జరుగలేదని ఆరోపించారు. పోలింగ్ గడువు ముగిసే సమయానికి 68.12 శాతం ఓటింగ్ జరుగగా క్యూ లైన్లో నిలబడి రాత్రి ఓటేసిన తరువాత మరోరకంగా , జూన్ 4న లెక్కింపు రోజున 82 శాతం పోలింగ్ జరిగిందని పేర్కొనడంపై తమకు అనుమానాలున్నాయని పేర్కొన్నారు. దాదాపు 12 శాతానికి పైగా తేడా ఉండటం అసాధారణమని, ఇదే విషయమై తాము పలుమార్లు ప్రశ్నిస్తే ఎన్నికల కమిషన్ సరైన సమాధానం తెలియజేయకపోవడం అనుమానాలకు కారణమని వ్యాఖ్యనించారు.ఫారం 20 లో పార్టీలవారీగా ఓట్లను ప్రకటించాల్సి ఉండగా నేటి వరకు ఓట్లను ప్రకటించాలేదని వెల్లడించారు.

# హాస్టల్లో ఇంటర్ విద్యార్థి తేజ అనుమానాస్పద మృతి

### విచారణకు ఆదేశించిన బీసీ సంక్షేమం శాఖ మంత్రి సవిత

అనంతపురం,ఆగష్టు 27 నగరంలోని బీసీ హాస్టల్లో ఇంటర్ విద్యార్థి తేజ అనుమానాస్పద మృతిపై బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత విచారణకు ఆదేశించారు. ఉరి వేసుకున్నట్లు హాస్టల్ అధికారులు, సిబ్బంది చెప్పడం.. యువకుడి మెడపై ఎలాంటి గాయాలు లేకపోవడంపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కుటుంబసభ్యులను పరామర్శించిన మంత్రి సవిత ఘటనపై పూర్తి విచారణ చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణదుర్గం మండలం పాలవాయి గ్రామానికి చెందిన లింగమయ్య కుమారుడు తేజ అనంతపురం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. బీసీ బాయ్స్ కాలేజీ హాస్టల్‌లో వసతిగృహంలో ఉంటున్నాడు. అయితే ఏం జరిగిందో ఏమో కానీ సోమవారం సాయంత్రం హాస్టల్ బాత్‌రూమ్‌లో కడ్డీకి ఉరివేసుకున్నాడు. తేజ చాలా మంచివాడని, ఎవరితోనూ గట్టిగా మాట్లాడేవాడు కాదని తోటి విద్యార్థులు చెప్తున్నారు. వారం నుంచి అతడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు వారు చెప్పారు. విద్యార్థి ఆత్మహత్య గల కారణాలు తెలియడం లేదని హాస్టల్ వా÷-డర్గ÷న్, బీసీ సంక్షేమశాఖ అధికారులు తెలిపారు. విషయం తెలుసుకున్న విద్యార్థి తండ్రి లింగమయ్య స్వగ్రామం నుంచి హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి చేరుకున్నాడు. బెడ్‌పై పడి ఉన్న కుమారుడి మృతదేహాన్ని చూసి ఆయన బోరున విలపించాడు. ఏదో జరిగిందని, తన కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని కన్నీరు మున్నీరయ్యాడు. న్యాయం చేయాలని అధికారులకు విన్నవించాడు. కేసు నమోదు చేశామని, పోస్టుమార్టం నివేదిక వస్తే మృతికి గల కారణాలు తెలుస్తాయని నాలుగో పట్టణ సీఐ సాయినాథ్ చెప్పారు. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమాఖ్య, ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ సోమవారం రాత్రి నిరసనకు దిగాయి. విద్యార్థి ఆరోగ్యం బాగాలేకపోయినా, ఎవరో కొడుతున్నా హాస్టల్ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని మండిపడ్డారు. అధికారులు నిజానిజాలు తేల్చాలని డిమాండ్ చేశారు. అయితే విద్యార్థి ఉరివేసుకున్నా గొంతుపై ఎలాంటి గాయాలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. విద్యార్థి కాలిపై మొబైల్ నంబర్ ఉండగా.. దానికి కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తోంది. ఆత్మహత్య గురించి తెలుసుకున్న మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకున్నారు. తేజ మృతదేహాన్ని పరిశీలించి.. హాస్టల్ విద్యార్థులు, అడిగి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అయితే తన కుమారుడి ఆత్మహత్యపై అనుమానాలు ఉన్నాయంటూ మంత్రి ఎదుట విద్యార్థి తండ్రి లింగమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏపీ ఒలింపిక్ సంఘాన్ని త్వరలో ప్రక్షాళన చేస్తాం : ఎంపీ కేశినేని చిన్ని



అమరావతి ఆగష్టు 27 : ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి క్రీడలకు అందుబాటులో ఉంచుతామని విజయవాడ ఎంపీ కేశినేని ( శివనాథ్)చిన్ని పేర్కొన్నారు.విజయవాడ లోఆయనమంగళవారం మీడియా తో మాట్లాడారు. ఏపీ ఒలింపిక్ సంఘం ఇంకా వైసీపీ నేతల కబ్జాలోనే ఉందని ఆరోపించారు.అసోసియోషన్‌లోని నలుగురు వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారని, దాదాపు 340 కేసుల్లో అసోసియేషన్ చిక్కుకుందని విమర్శించారు. గత ప్రభుత్వం మితిమీరిన రాజకీయ జోక్యం వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని వెల్లడించారు. అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని తెలిపారు.ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీగా భూ అక్రమాలు జరిగాయని వివరించారు. అగ్రిగోల్డ్, దేవాదాయ, చెరువులు కూడా వేటినీ వైసీపి నాయకులు వదల్లేదని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి ప్రజలకు మేలు చేస్తామని స్పష్టం చేశారు. అంతకు ముందు కృష్ణాష్టమి వేడుకులో పాల్గొని పూజలు చేశారు.

# విశాఖలో అక్రమ నిర్మాణాలు చేపడితే హైడ్రా తరహా చర్యలు : ఎమ్మెల్యే గంటా వ్యాఖ్యలు

అమరావతిఆగష్టు 27 : ఏపీలోని ఆర్థిక రాజధాని విశాఖలో అక్రమ నిర్మాణాలు చేపడితే హైదరాబాద్‌లో మాదిరిగా హైడ్రా తరహ చర్యలు మొదలు పెడుతామని విశాఖ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం విశాఖపట్నం లోని కాపులుప్పాడ డంపింగ్ యార్డును మంత్రి నారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అక్రమ నిర్మాణాలతో పర్యావరణానికి, ప్రజలకు అనేక విధాలుగా నష్టం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేస్తుందన్నారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేశారని ఆరోపించారు. పట్టణాలు, నగరాల్లో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమ నిర్మాణాలను ఆపకపోతే ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమ య్యాయని విమర్శించా రు. రుషి కొండ భవనా లపై సీఎం చంద్ర బాబు దృష్టి సారిం వెల్లడిం చారు. 2023లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కింద కేంద్రం నుంచి రూ. 450 కోట్ల నిధులు వస్తే వాటని వాటికి మళ్లించారని దుయ్యబట్టారు.



# సంపాదకీయం

బుధవారం 28-08-2024

## పోలవరం నుంచి తుంగభద్ర దాకా...!

ఆనకట్టలు ఆధునిక భారతావని అభివృద్ధికి చిహ్నాలు. అందుకే బాక్రానంగల్ ఆనకట్ట నిర్మాణం ప్రారంభిస్తూ ఆనకట్టలు ఆధునిక భారతదేశం దేవాలయాలు అన్నారు మాజీ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ. క్రీ.శ. రెండవ శతాబ్దంలో రాజు కరికాల చోళుడు మొదటి ఆనకట్టగా కల్లనై డ్యామ్ నిర్మించాడు. ఇప్పుడు 6వేల ఆనకట్టలతో భారత్ ప్రపంచంలో మూడో స్థానంలో ఉంది. ఈ డ్యామ్‌లలో 80 శాతానికి పైగా నిర్మించి 25 ఏళ్లు దాటినవి కాగా 234 డ్యాముల వయస్సు వందేళ్లు దాటింది. ఇప్పుడు వాటి భద్రతకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. డ్యాముల భద్రత, నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం దార్శనిక దృష్టితో 2021లో ఆనకట్టల భద్రతా చట్టం (డిఎస్ఏ) రూపొందించడం జరిగింది. ఆనకట్ట నిఘా, తనిఖీ, భద్రతపై జాతీయ కమిటీ, కేంద్ర స్థాయిలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) రాష్ట్ర స్థాయిలో డ్యామ్ భద్రత కమిటీ ఏర్పాటు చేయడం తప్పనిసరి అని ఈ చట్టం నిర్దేశిస్తోంది. అంతే కాకుండా డ్యామ్ వద్ద ప్రత్యేక డ్యామ్ సేఫ్టీ యూనిట్‌ని కలిగి ఉండాలి. క్రమం తప్పకుండా సమగ్ర భద్రతా మూల్యాంకనాలను నిర్వహించాలి. ప్రధానంగా డ్యామ్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేట్ ఏజెన్సీలు కలిసి పనిచేసి ఆనకట్టల భద్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. ఆనకట్టల భద్రత, నిర్వహణ విషయంలో కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందువలన ఆనకట్టల భద్రతా చట్టం (డిఎస్ఏ) నిష్ప్రయోజనంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం కేవలం ఉచితాలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ, అత్యంత ముఖ్యమైన సాగునీరు అందించే ప్రాజెక్టుల ప్రాముఖ్యతను విస్మరిస్తున్నారు. ఇక ఏపీలో అయితే గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగినంత నిర్లక్ష్యం, విధ్వంసం బహుశా ఎన్నడూ జరగలేదు. రెండు తెలుగు రాష్ట్రాలలోని సుమారు 13 లక్షల ఎకరాలకు సాగు నీరందించే శ్రీశైలం ప్రాజెక్టులో డ్యాం ఎదురుగా వంద మీటర్ల లోతున భారీ గొయ్యి ఏర్పడి డ్యాం భద్రతకే ముప్పులా పరిణమిస్తోంది. దీని మరమ్మత్తులకు రూ.10 కోట్లు అవసరమని కోరినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఏప్రాన్, షార్ట్ కాంక్రీటింగ్ పనులు, ఇతర మరమ్మతులకు రూ.174 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు పంపితే గత ప్రభుత్వం ఇచ్చింది రూ.10 లక్షలు మాత్రమే. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో సుమారు 10.16 లక్షల ఎకరాలకు సాగు నీరందించే ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ 175 గేట్లలో దాదాపు 100 గేట్లకు మరమ్మత్తులు చేయాల్సి ఉంది. పులిచింతల ప్రాజెక్టులో గేట్ల నిర్వహణ సరిగా లేక 2021 ఆగస్టు 5న 16వ నెంబరు గేటు కొట్టుకుపోయింది. గేట్ల నిర్వహణకు, ఇతర పనులకు అధికారులు ప్రతిపాదించిన రూ.1.66 కోట్లు నిధులు ఇవ్వనందున పైనుండి వరద నీరొస్తున్నా పూర్తి స్థాయిలో నింపకుండా, దిగువకు వదిలేసారు. గుండ్లకమ్మ ప్రాజెక్టులో గేట్ల మార్పిడికి రూ.3 కోట్లు ఇవ్వకపోవడం వలన 2022 ఆగస్టు 31న మూడో నంబరు గేటు, మరుసటి ఏడాది రెండో నంబరు గేటు కొట్టుకుపోయాయి. 2021లో పింఛా ప్రాజెక్టు మట్టికట్ట కొట్టుకుపోయింది. అదే ఏడాది ప్రాజెక్టు నిర్వహణా లోపం వల్ల అన్నమయ్య జలాశయం మట్టికట్ట కొట్టుకుపోయి 39 మంది అసువులు బాసారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని సుంకేసుల, మైలవరం, జూరాల, నెల్లూరు జిల్లాలోని సోమశిల, శ్రీ సత్యసాయి జిల్లాలోని ఎగువ పెన్నా తదితర జలాశయాల నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వనందువలన అధ్వానంగా మారింది. డ్రిప్-2 పథకం క్రింద ప్రాజెక్టు మరమ్మత్తులకు కేంద్రం నుండి 70 శాతం నిధులు వచ్చే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోలేదు. ఇక ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రస్తుత స్థితిగతులు, నిర్మాణ జాప్యానికి, వ్యయం పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణ సంస్థను మార్చడం, భూసేకరణ - సహాయ పునరావాస కార్యక్రమాల్లో తీవ్ర జాప్యం, ఆమోదం పొందిన డిపిఆర్‌లోని డిజైన్లలో మార్పులు కారణమని ఇటీవలే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ తేల్చి చెప్పింది. కర్ణాటక, తెలంగాణ, రాయలసీమ జిల్లాల్లోని లక్షలాది ఎకరాలకు సాగు నీరందించే తుంగభద్ర జలాశయం నిండుగా ఉన్న సమయంలో 19వ నెంబరు గేటు ఇటీవలే కొట్టుకుపోయింది. అప్రమత్తమైన ప్రభుత్వం గేట్ల రూపకల్పన నిపుణుడు నాగినేని కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో ఇంజనీర్ల బృందం కొట్టుకుపోయిన క్రస్ట్ గేట్ స్థానంలో స్టాప్ లాగ్ గేటు బిగించి నీటి వృథాను అరికట్టింది. ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, వందల, వేల కోట్లు వెచ్చించి నిర్మించిన ప్రాజెక్టుల నిర్వహణకు ప్రభుత్వాలు నిధులు సక్రమంగా, సకాలంలో విడుదల చేయనందున నిర్వహణ పనులు చేయడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. అత్యంత విలువైన నీరు సముద్రం పాలై, ప్రాజెక్టు పరిధిలోని లక్షల ఎకరాలు సాగుకు నోచుకోని పరిస్థితి దాపురిస్తోంది. డ్రిప్ పథకాన్ని ఉపయోగించుకుని పాతతరం నాటి జలాశయ ప్రాజెక్టుల ఆధునికీకరణ, అవసరమైన జలాశయాల మరమ్మత్తులు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద కాకుండా ప్రాజెక్టు స్థాయిని బట్టి ప్రాజెక్టు భద్రత, నిర్వహణ కోసం విధిగా నిధులు కేటాయించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి. తాగునీరు, జలవిద్యుత్, వరదల రక్షణ, పెరుగుతున్న నీటి డిమాండ్‌ను తీర్చడంలో బహుముఖ పాత్ర పోషిస్తున్న జలాశయాల రక్షణకు, నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం ప్రథమ బాధ్యత అని ప్రభుత్వాలు గుర్తెరగాలి.

# కరీంనగర్ కు కాడ్రా..... పబ్లిక్ డిమాండ్

కరీంనగర్, ఆగస్టు 27, )కంచే చేను మేసినట్లు.. ప్రభుత్వాస్తులను రక్షించే వారే భక్షించారు.. గత పాలనలో కోట్లాది రూపాయల భూములను చెరబట్టారు. పేదలు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించినా ఫలితం లేకుండా పోయింది. తిరిగి వారి పైనే పోలీసులు కేసు నమోదు చేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీన్ రివర్స్ అయింది.. పేదల భూములు కబ్జా చేసిన పలువురు కటకటాల పాలయ్యారు. అలాగే ప్రభుత్వం భూముల పరిరక్షణకు కాడ్రా ఏర్పాటు చేయాలని డిమాండ్ వినిపిస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో వారు వాడిందే ఆట పాడిందే పాటగా మారింది. ఎవరైనా అడ్డు చెబితే అంతే సంగతులు. గతంలో ఒక మంత్రిగా వ్యవహరించిన ముఖ్య నేత పేరు చెప్పుకొని అనుచరు సాగించిన అరాచకం అంతా కాదు. కోట్లలో ఉండే ప్రభుత్వ భూములతో పాటు పేదల భూములను కూడా చెరపడ్డారు. ఎదురు తిరిగిన వారిపైనే తమకున్న పలుకుబడిని ఉపయోగించి ఉల్టా కేసులు నమోదు చేయించి జైలు పాలు చేశారు. పదేళ్ల కాలం పాటు వారి హవా కొనసాగింది. పోలీసులు, అధికారులు కూడా కిమ్మనకుండా అడ్డు చెప్పలేకపోయారు. ప్రభుత్వం మారింది.. సీన్ రివర్స్ అయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల కబ్జాపై ప్రత్యేక దృష్టి సారించారు. హైదరాబాదులో వేల కోట్ల రూపాయల చెరువులు, కుంటలు ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. వీటి పరిరక్షణతో పాటు ఇకముందు కూడా కబ్జా కాకుండా ఇతర దేశాలో అధ్యయం చేసిన తర్వాత హైడ్రాను అనే ప్రత్యేక ముఖ్యమంత్రి ఏర్పాటు చేశారు. దానికి సంపూర్ణ అధికారాలు అప్పగించారు. చెరువులు, కుంటలు ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో చేపట్టిన అక్రమాణలపై హైడ్రాధికారులు ఉక్కు పాదం మోపుతున్నారు. బీఆర్ఎస్ హయంలో కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో విపరీతమైన భూకబ్జాలు జరిగాయి. పేదలు సామాన్యులను సైతం నానా ఇబ్బందులకు గురిచేసి వారి భూములను సైతం చెర పెట్టారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమణాలపై ఉక్కు పాదం మోపుతున్న హైదరాబాద్ హైడ్రా లాగా కరీంనగర్ కు ఒక కాడ్రా ఏర్పాటు చేయాలని అంశం ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. ప్రభుత్వాస్తుల పరిరక్షణ, కబ్జాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా అనే ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశారు. చెరువులు, కుంటల్లో ఫుల్ ట్యాంక్ లెవెల్ బఫర్ జోన్లలో చేపట్టిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కు పాదం మోపుతున్నది. గత బిఆర్ఎస్ పాలనలో కరీంనగర్తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో విచ్చలవిడిగా భూములు కబ్జాకు గురయ్యాయి. అడ్డు అదుపు లేకుండా వేలకోట్ల రూపాయల భూములు అన్యాక్రాంతమ య్యాయి. గతంలో మంత్రిగా వ్యవహరించిన ముఖ్య నేతతో పాటు ఇతర నేతలు ఇందులో కీలకపాత్ర పోషించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. పేదలకు సంబంధించిన ప్లాట్లను సైతం చెరబట్టారు. వారిని ముప్పు తిప్పలు పెట్టారు. పేదలు సిపి అభిషేక్ మహంతికి ఫిర్యాదు చేయడంతో కొందరు నాయకులు, కార్పొరేటర్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కరీంనగర్ చరిత్రలో కబ్జాల పర్వం సంచలనం సృష్టించింది. దీంతో పాటు అనేక ఫిర్యాదులు భూకబ్జాలపైనే వస్తున్నాయి. హైదరాబాదులో ఏర్పాటు చేసిన హైడ్రాలాగా కరీంనగర్లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు కాడ్రా (కరీంనగర్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఆసెట్ ప్రొడక్షన్ ఏజెన్సీ) ని ఏర్పాటు చేయాలని డిమాండ్ ప్రజల నుంచి వస్తున్నది. హైదరాబాదులో కబ్జాదారులపై పాదం మోపుతున్న హైడ్రాకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నది. కరీంనగర్లో సైతం ఏర్పాటు చేస్తే ఆక్రమణదారులకు చుక్కలు తప్పవనే సమాధానం వినిపిస్తున్నది. ఎల్ఎండి రిజర్వాయర్ సమీపంలో ఎస్సారెస్పీకి సంబంధించిన భూములు కబ్జాకు గురయ్యాయి. అదేవిధంగా భూములకు రెక్కలు రావడంతో కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో చెరువులు, కుంటల్లో ప్రభుత్వ భూములను సైతం గత పాలనలో చెరబట్టారు. పేదల ఇండ్లను సైతం ధ్వంసం చేసిన ఘటనలు కరీంనగర్ లో ఉన్నాయి. పైసా పైసా కూడబెట్టుకొని పేదలు ఇళ్ల స్థలాలు కొనుక్కుంటే వారివి సైతం కబ్జా చేశారు. తిరిగి వారి పైన కేసులు పెట్టి జైలు పాలు చేశారు. వీటి విరుగుడుకు కరీంనగర్లో కాడ్రా ఏర్పాటు చేయాలని, దీంతో అటు ప్రభుత్వ భూములు ఇటు సామాన్యుల భూములకు రక్షణ ఉంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల్లో కొంత ధైర్యం కల్పించిన వారవుతారని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి ఇదే అంశంపై ఆదివారం ఒక ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల సహకారంతో కరీంనగర్ లో కాడ్రా ఏర్పాటుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇది మంచి నిర్ణయం ప్రజలు స్వాగతించి తీరాల్సిందే.. ఏది ఏమైనా హైడ్రా కరీంనగర్ లోను ప్రకంపనలు సృష్టించే అవకాశం ఉంది. కాడ్రా ఏర్పడితే మాత్రం అక్రమార్కులా వెన్నులో వణుకు పుట్టే అవకాశం ఉంది.

# అందుబాటులోకి.. రైతు భరోసా యాప్..ట్రయల్ పూర్తి

హైదరాబాద్ ఆగస్టు 27, రైతు వివరాల ఎంట్రీ సమయంలో మూడు రకాల ఇబ్బందులు మాఫీ కాని రైతుల నుంచి ఫ్యామిలీ అఫిడవిట్ తీసుకోనున్న ఆఫీసర్లు మంగళవారం యాప్పై ప్రిన్సిపల్ సెక్రటరీ, అగ్రికల్చర్ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ బ్యాంకర్లు, ఆఫీసర్ల పొరపాట్ల వల్ల రుణమాఫీలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర సర్కారు సిద్ధమైంది. ఈ మేరకు రైతు భరోసా యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ట్రయల్ పూర్తి కాగా, యాప్లో చేయాల్సిన మార్పు, చేర్పులపై మంగళవారం అన్ని జిల్లాల వ్యవసాయాధికారులతో ప్రిన్సిపల్ సెక్రటరీ, అగ్రికల్చర్ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. వీసీలో వచ్చిన సూచనలు, సలహాల మేరకు యాప్లో మార్పులు చేర్పులు చేయనున్నారు. మొదట ఫ్యామిలీ గ్రూపింగ్:రాష్ట్ర సర్కారు రూ. 2 లక్షలలోపు లోన్లు తీసుకున్న ప్రతి రైతు కుటుంబానికి రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఈమేరకు పంద్రాగస్టులోపు రూ.2 లక్షలలోపు లోన్లు తీసుకున్న రైతుల రుణాలను మాఫీ చేసింది. కానీ కొన్ని టెక్నికల్ సమస్య వల్ల చాలా మందికి రుణాలు మాఫీ కాలేదు. 31 రకాల ఇబ్బందుల వల్ల చాలా మందికి లోన్లు మాఫీ కాలేదని అగ్రికల్చర్ ఆఫీసర్లు గుర్తించి, ఆ రిపోర్టును ఇటీవల రాష్ట్ర సర్కారుకు అందించారు. ఇందులో ప్రధానంగా రేషన్ కార్డల్లో కుటుంబ సభ్యుల వివరాలు తప్పుగా ఉండడం, అర్హుల పేర్లు రేషన్ కార్డుల్లో ఒకలా, ఆధార్ మరోలా ఉండడం.. ఆధార్ నంబర్లు తప్పుగా పడడం, అర్హుల పేర్లు ఆధార్లో ఒకలాగా, బ్యాంక్ అకౌంట్లో మరోలా పడడం లాంటి సమస్యలు ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు రాష్ట్ర సర్కారు తొమ్మిది రోజుల్లోనే భరోసా యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. మొదట యాప్లో రుణమాఫీ కాని రైతు కుటుంబ సభ్యుల వివరాలను ఫ్యామిలీ గ్రూపింగ్, ఎంట్రీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు గత శనివారం రాష్ట్రంలోని అన్ని మండలాల వ్యవసాయాధికారులు యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. వారి ఆదేశానుసారం యాప్ ను డౌన్లోడ్ చేసుకున్న మండల వ్యవసాయధికారులు. సర్కారు సూచనలు మేరకు ట్రయల్ నిర్వహించారు. ప్రతి మండలంలోని ఒక రైతు కుటుంబ వివరాలు ఎంట్రీ చేశారు.

బ్యాంకర్ల నుంచి వివరాల సేకరణ..

రుణమాఫీ కాని రైతుల వివరాలు మండల వ్యవసాయాధికారులకు అందజేయాలని రాష్ట్ర సర్కారు బ్యాంకర్లను ఆదేశించింది. దీంతో వారు రుణాలు మాఫీ కాని వివరాలను రెడీ చేసి మండల వ్యవసాయధికారులకు అప్పగించే పనిలో ఉన్నారు. ఒకటి రెండో రోజుల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. బ్యాంకర్లు ఇచ్చిన వివరాల ఆధారంగా యాప్ లాగిన్ ఉన్న మండల వ్యవసాయధికారులు ప్రతి గ్రామంలో పర్యటించనున్నారు. లిస్టులో ఉన్న పేర్ల ఆదారంగా ప్రతి రైతు ఇంటి వద్దకు వెళ్లి యాప్లో వివరాలు నమోదు చేయనున్నారు.

అఫిడవిట్ తప్పనిసరి:జనరల్ ట్రాన్స్ఫర్స్ భాగంగా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో ఇటీవల చాలా మంది ఆఫీసర్లు ఒక మండలం నుంచి మరో మండలానికి బదిలీ అయ్యారు. ఈ క్రమంలో కొత్తగా మండలానికి వచ్చిన ఆఫీసర్లకు ఎంక్వైరీ సమయంలో ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు రైతుల నుంచి ఫ్యామిలీ అఫిడవిట్లు తీసుకోవాలని సర్కారు నిర్ణయించింది. ఈ మేరకు రుణమాఫీ కాని రైతు తమ కుటుంబంలో ఎంత మంది ఉన్నారు? అనే వివరాలతో ఫ్యామిలీ అఫిడవిట్ను పంచాయతీ సెక్రటరీ లేదా గెజిటెడ్ ఆఫీసర్ సిగ్నేచర్ తో తీసుకోవాల్సి ఉంటుంది. ఈ సర్టిఫికెటు ను సర్వేకు వచ్చే ఆఫీసర్ కు అందించాల్సి ఉంటుంది. వారు ఈ సర్టిఫికెట్ ఫొటోలు తీసి, యాప్లో అప్లోడ్ చేస్తారు. ఇందుకు సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రానున్నాయి.

ఎంట్రీ సమయంలో ఆఫీసర్లకు మూడు రకాల ఇబ్బందులు,

ఒక మండలానికి చెందిన రైతు ఆ మండలంలోని బ్యాంకులో కాకుండా మరో మండలంలోని బ్యాంకులో క్రాప్ లోన్ తీసుకొని ఉంటే యాప్లో ఆ రైతు వివరాలు ఎంట్రీ కావడం లేదు.

యాప్లో రిలేషన్స్ ఆప్షన్లో కూతురు, కుమారుడు పేర్లు మాత్రమే డిస్ప్లేలో ఉన్నాయి. దీని వల్ల కోడళ్లు, అల్లుళ్లు, మనువళ్లు, మనుమరాండ్లు, నాన్నమ్మ, తాతయ్య వంటి పేర్లు ఎంట్రీ చేయడానికి ఇబ్బందులు వస్తున్నాయి.

భర్త పేరు మీద భూమి ఉండి ఆయన చనిపోతే ఆధార్ నంబర్ లేకపోవడం.. భార్య పేరు మీద భూమి ఉండి ఆమె చనిపోతే ఆధార్ నంబర్ లేకపోతే యాప్లోవివరాలు ఎంట్రీ కావడం లేదు.

# హైదరాబాద్ అక్రమణ సరే..

**జిల్లాల అక్రమణ సంగతీ ఏంటీ..?**

**జిల్లాల్లో అక్రమణకు గురి అవ్వుతున్న చెరువ్వులు, కుంటలు**

**హైడ్రా మాదిరి ఇక్కడి అక్రమణలు తొలగించాలి**


**చెరువ్వులు, కుంటలను రక్షించాలి**

**బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి**

పెద్దపల్లి ఆగస్టు 27, హైదరాబాద్ డిజార్టర్ మేనేజ్మెంట్ కమిటీ మాదిరి రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అక్రమణకు గురి అవుతున్న చెరువులు, కుంటలను కాపాడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రావంటి టీంలను ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టె ముక్కుల సురేష్ రెడ్డి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి జిల్లా పలువురు రాజకీయ ప్రముఖులు, వ్యాపారులు కలిసి చెరువులు కుంటలను కబ్జా చేస్తున్నారని సురేష్ రెడ్డి ఆరోపించారు. చెరువులు, కుంటలు, ఫుల్ ట్యాంట్ లెవల్ బఫర్ జోన్ పరిధిలో నిర్మాణాలు చేస్తు అక్రమిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని చెరువులు, కుంటలు కబ్జా కాకుండ చూడాలని ఇందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి ఇప్పటికే చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయడంతో పాటు చెరువులు కుంటలు అక్రమణకు గురికాకుండ చూడాలని సురేష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గవర్నర్ ములుగు జిల్లా పర్యటనలో అపశ్రతి.. విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌కు పాముకాటు

ములుగు : రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ములుగు జిల్లా పర్యటనలో అపశ్రతి చోటు చేసుకుంది. గవర్నర్ పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘ టనలు చోటు చేసుకోకుండా గ్రే హౌండ్స్‌తో అధికారులు ముందస్తుగా భారీగా భద్రతా దళాలను మోహరిం చారు. కాగా, వెంకటాపూర్ మండలంలోని దట్టమైన అడవిలో విధుల్లో ఉన్న



గ్రేహౌండ్ పోలీస్ కానిస్టేబుల్ గుండ్ల ప్రశాంత్ అనే వ్యక్తికి పాము కాటు(ానిజీనెవ ఎతిబివ) వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. గమనించిన తోటి సిబ్బంది హుటాహుటున కానిస్టేబుల్‌ను ములుగు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించి వైద్యమందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వాన కాలం పంట నుండి రైతులకు బోనస్ ఇస్తాం

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావ్వు

పెద్దపల్లి ఆగస్టు 27, మండలంలోని తుర్కలమద్ది కుంట గ్రామంలో మంగళవారం పెద్దపల్లి నుండి తుర్కలమద్దికుంట అలాగే తుర్కల మద్దికుంట నుండి కాచాపూర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణంతో పాటు ఆంజనేయ స్వామి ఆలయం నుండి మద్దికుంట పాఠశాల చౌరస్తా వరకు 1200 మీటర్ల సి.సి రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్లు, సంబంధిత ఇంజనీరింగ్ శాఖ ఎ.ఈ, గ్రామస్తులతో కలిసి పనులను శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గ్రామస్తుల అభిప్రాయం ప్రకారం 33 ఫిట్ల రోడ్డు వెడల్పుతో పాటు రెండు పక్కల డ్రైనేజీ నిర్మాణం కోసం గ్రామస్తుల ఆలోచనతో ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. రోడ్డు వెడల్పు లో భాగంగా 4 నుండి 5 ఇండ్లు సంబందించిన సమస్య ఉంటే తమ గ్రామ నాయకుల సహకారంతో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి వారందరికీ నష్టం కాకుండా చర్యలు తీసుకుంటామని గ్రామస్తులందరి ముందు ఆయన హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న సమ్మక్క- సారళమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో పంచాయతీ రాజ్ శాఖ ద్వారా హనుమాన్ విగ్రహం నుండి కెనాల్ ద్వారా మేరపల్లి, తెనుగుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డు నిర్మాణం కోసం ప్రపోసల్ చేసినట్లు తెలిపారు. దీంతో పాటు రాబోయే సమ్మక్క సారళమ్మ జాతర వరకు సి.సి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. కాచాపూర్ నుండి మద్దికుంట మార్గం మధ్యలో ఉన్న 2 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణం కోసం సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడం జరిగిందన్నారు. అలాగే ఎన్నికల సమయంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఇంటి ఇంటికి విజ్ఞన్న నినాదంతో మద్దికుంట గ్రామానికి వచ్చినప్పుడు గ్రామస్తులు రోడ్డు కావాలని అడగడంతో ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం దసరా వరకు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఏక కాలంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వనిదని ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణమాఫీ ప్రకటించారని ఎన్నికల హామీకి కట్టుబడి ఉండి రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి తీరుతుందని ప్రతిపక్షాలు చేసే విమర్శలను రైతుల నమ్మకూడదని కోరారు.

రాష్ట్ర వ్యాప్తంగా కొన్నిచోట్ల సాంకేతిక లోపాల వల్ల, మరికొన్ని చోట్ల బ్యాంకుల తప్పిదం వల్ల రైతులకు రుణమాఫీ అందలేదని వాటన్నిటిని సవరించి పూర్తిస్థాయిలో రుణమాఫీ అందజేస్తామని రైతులు నిరాశ చెందవద్దని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పాతాళ లోకంలో పడదేసిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు కొన్నిచోట్ల రైతుల ముసుగులో రుణమాఫీ ఆందోళనలు పాల్పడుతున్నారని వారికి రైతులే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. రుణమా ఫీ పై తోడు దొంగలైన కేటీఆర్, హరీష్ రావులు అబద్దాలతో పోటీపడి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని అన్నారు. అలాగే కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతుల ప్రాణాల ను బలి తీసుకుందని విమర్శించారు. బిజెపి పార్టీ అధికారంలో ఉన్న ఏ ఒక్క రాష్ట్రంలో కూడా రుణమాఫీ చేయలేదని ఎద్దేవా చేశారు.. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## ఫీల్డ్ లో ఉండేందుకే బాబు ప్రాధాన్యం



విజయవాడ, ఆగస్టు 27, ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ బయటకు వచ్చింది చాలా తక్కువ. తొలి మూడు సంవత్సరాలు ఆయన తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితం అయ్యారు. అయితే చివరి రెండేళ్ళ బయటకు రావడం ప్రారంభించారు. ప్రజల మధ్యలోనే సంక్షేమ పథకాలకు బటన్ నొక్కేవారు. అయితే జగన్ బయటకు అడుగుపెడితే పరదాలు, ఫుల్ సెక్యూరిటీ కనిపించేది. జన సమీకరణ భారీగా చేసేవారు. కానీ అందుకు విరుద్ధంగా సాగుతోంది చంద్రబాబు ప్రయాణం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 75 రోజులు దాటుతోంది. సీఎం చంద్రబాబు నుంచి ఎమ్మెల్యేల వరకు ఎక్కడా ఆర్భాటం చేయడం లేదు. నెలలో విధిగా రెండుసార్లు సీఎం చంద్రబాబు ప్రజల మధ్యకు వస్తున్నారు. ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఎక్కడ పరదాలు కట్టడం లేదు. ట్రాఫిక్ ఆంక్షలు లేవు. ప్రజలకు నిర్బంధాలు లేవు. చివరకు వామపక్షాల నేతల హౌస్ అరెస్టులు కూడా లేవు. సాఫీగా ప్రయాణాన్ని సాగిస్తున్నారు చంద్రబాబు. ప్రజల్లో ఒక రకమైన చర్చకు కారణమవుతోంది ఈ పరిస్థితి. గతానికి భిన్నంగా పాలన సాగుతుండడంతో తటస్థులు ఆహ్వానిస్తున్నారు. అదే సమయంలో పార్టీ శ్రేణులకు సైతం సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం 6 తర్వాత అధికారులతో సమీక్షలు వద్దని కూడా సూచించారు. పబ్లిక్ ప్లేసుల్లో బహిరంగ మీటింగులు వద్దని కూడా ఆదేశాలు ఇచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తాన్ని నాలుగు వేల రూపాయలకు పెంచింది. వాలంటీర్ల ద్వారా కాకుండా.. ప్రభుత్వ సిబ్బందితోనే అందిస్తోంది. జూలై, ఆగస్టు నెలల్లో విజయవంతంగా పింఛన్ పంపిణీని పూర్తి చేసింది. చంద్రబాబు స్వయంగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. వారితో మమేకమయ్యే ప్రయత్నం చేశారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కూడా సీఎం చంద్రబాబును సాదరంగా ఆహ్వానించారు.అటు చంద్రబాబులో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. జిల్లాల పర్యటనకు వెళ్ళినప్పుడు ప్రజల నుంచి వస్తున్న వినతులను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. గుడివాడలో అన్నా క్యాంటీన్ ను ప్రారంభించారు చంద్రబాబు. ఓ ఆటో డ్రైవర్ తన సమస్యను చెప్పుకున్నాడు. గతంలో టీడీపి ప్రభుత్వమే తనకు కార్పొరేషన్ ద్వారా ఆటో అందించిన విషయాన్ని గుర్తు చేశాడు. ఎలక్ట్రికల్ ఆటో ఇస్తే తన జీవనం మరింత మెరుగుపడుతుందని చెప్పడంతో అక్కడికక్కడే మంజూరు చేయించారు. ఓ బధిరుడు తనకు ఎలక్ట్రికల్ స్కూటీ కావాలని చంద్రబాబును అడిగితే వెనువెంటనే సమకూర్చారు. గతంలో చంద్రబాబు ఈ విషయంలో ఆశించిన స్థాయిలో స్పందించేవారు కాదు. కానీ ఇప్పుడు సత్వర పరిష్కారానికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నారు.గతంలో జగన్ పై ఒక అపవాదు ఉండేది. ఎటువంటి ఘటనలకైనా స్పందించే వారు కాదని ప్రతిపక్షాలు విమర్శించేవి. పంటలకు నష్టం వాటిల్లినప్పుడు కూడా ఏరియల్ సర్వే కు పరిమితం అయ్యేవారు. కానీ చంద్రబాబు అలా కాదు. వెనువెంటనే రంగంలోకి దిగుతున్నారు. అచ్యుతాపురం ఫార్మా ఘటనపై వెంటనే స్పందించారు. సత్వర చర్యలకు ఉపక్రమించారు. బాధితులను పరామర్శించి పరిహారం ప్రకటించారు. అటు పార్టీ శ్రేణులతో మమేకమవుతున్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేశారు. ఇలా ఎలా చూసుకున్నా బాధ్యతలు స్వీకరించిన ఆ క్షణం నుంచి రంగంలోకి దిగారు చంద్రబాబు.

## 400 అడుగులు వెనక్కి సముద్రం...

విశాఖపట్టణం, ఆగస్టు 27, సముద్రం ఉన్నట్టుండి వెనక్కి వెళ్లడం ఇప్పుడు విశాఖ వాసులను ఆందోళనకు గురిచేస్తుంది. అమావాస్య, పౌర్ణమి సమయాల్లో కలిగే వాతావరణ పరిస్థితుల ప్రభావమో తెలియదు కానీ విశాఖ తీరంలో సముద్రం 400 అడుగుల మేర వెనక్కి వెళ్ళింది. దీంతో సముద్రంలో అలజడి రేగింది. అసలు దీనికి కారణం ఏంటా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. ప్రధానంగా ఆర్కే బీచ్ పరిసర ప్రాంతాల్లో సముద్రం 400 మీటర్ల పాటు వెనక్కి వెళ్ళిపోయింది. దీంతో అలలు ఉండాల్సిన చోట.. పెద్ద రాళ్లు బయటపడ్డాయి. దీంతో జనాల్లో ఒక రకమైన సందడి నెలకొంది. అక్కడ సెల్ఫీలు దిగేందుకు జనాలు ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా వీకెండ్ లో ఆర్కే బీచ్ రద్దీగా ఉంటుంది. జనాలతో కిటకిటలాడుతూ కనిపిస్తుంది. అటువంటి సమయంలో ఉన్నపలంగా సముద్రం వెనక్కి వెళ్లిపోవడం అంటే సాధారణ విషయం కాదు. అది కూడా దాదాపు అర కిలోమీటర్ కావడం గమనార్హం.విశాఖ బీచ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. తీరంలో ఏ చిన్నపాటి మార్పు జరిగినా నగరవాసులు ఇట్టే



పసిగట్టేస్తారు. నిత్యం బీచ్ ను సందర్శించిన వారు ఉంటారు. నగరంలో ఉన్న యువత, మహిళలు, పిల్లలు, పెద్దలు బీచ్ లో ఆడి పాడి వెళ్తుంటారు. నిత్య జీవితం బీచ్ తోనే ముడిపడి ఉండడంతో ఏ చిన్నపాటి మార్పులైనా ఇట్టే పసిగట్టేస్తారు. తాజాగా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో వారంతా ఆందోళనకు గురయ్యారు. ఆపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.పౌర్ణమి ,అమావాస్య సమయాల్లో సముద్రం ఆటుపోట్లకు గురికావడం సహజం.కొద్దిగా వెనక్కి వెళ్లడం.. మరికొద్దిగా ముందుకు రావడం పరిపాటి. సముద్రం ఎత్తు పెరగడం కూడా సహజం. కానీ ఈసారి 400 మీటర్ల పాటు వెనక్కి వెళ్లడం మాత్రం ఆశ్చర్యం వేస్తోంది. రెండు రోజుల కిందట సముద్రం రంగు మార్చుకుంది. సముద్రంలో నీరు ఎరుపు రంగులోకి మారింది. నీలిరంగు నుంచి మార్పు సంతరించుకోవడంతో అంతా ఆశ్చర్యానికి గురయ్యారు.అయితే సముద్రం లోపల జరిగిన అనేక రకాల పరిణామాల ప్రభావం తీరంపై పడుతుందని.. ఇది సహజ ప్రక్రియగా నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే సాగర కదలికలు గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# దువ్వాడకో న్యాయం... మిగిలిన వారికి మరొకటా...

### మండిపడుతున్న దువ్వాడ ఫ్యాన్స్

శ్రీకాకుళం, ఆగస్టు 27 వైఎస్ఆర్సీపీకి కొత్త సమస్య వచ్చి పడింది. ముందు విజయసాయిరెడ్డి, తర్వాత దువ్వాడ, ఇప్పుడు అనంతబాబు. ఇలా రోజుకొకరిపై ఆరోపణలు రావడంతో ఆ పార్టీకి ఏం చేయాలో అర్థం కాలేదు. అయితే టాక్ ఆఫ్‌ది తెలుగు స్టేట్స్ అయిన దువ్వాడపై మాత్రం చర్యలు తీసుకున్నారు. టెక్కలి ఇంచార్జ్‌గా తొలగించారు. దీనిపై దువ్వాడ అనుచరులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దువ్వాడ కో న్యాయం మిగిలిన వాళ్ళకో న్యాయమా జగన్? ప్రస్తుతం ఉత్తరాంధ్ర వైసీపీలో ఇదే మెయిన్ టాపిక్‌గా మారింది. ఇటీవల వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కుటుంబ వ్యవహారాలు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. భార్య బిడ్డలు ఉండగా మరొక స్త్రీతో ఆయన కలిసి ఉంటున్నరనే ఆయనపై ఉన్న ప్రధాన ఆరోపణ. దీంతో ఆయన భార్యాపిల్లలు రొడ్డుకెక్కారు. న్యాయం చెయ్యాలని దువ్వాడ ఇంటి ముందే నిరసనలకు దిగారు. వారం పదిరోజులు ఇష్యూ కూల్ అవుతుందని చూసిన వైసీపీ.. పరిస్థితి సద్దుమణగకపోవడంతో ఆయన్ని టెక్కలి ఇంచార్జ్ పదవి నుంచి తప్పించింది. ఆస్థానం లో పేరాడ తిలక్‌ను నియమించారు పార్టీ అధినేత జగన్. దువ్వాడ శ్రీనివాస్‌పై చర్యలకు కారణం ఇదీ అంటూ పార్టీపైకి చెప్పకపోయినా దువ్వాడ ఫ్యామిలీ గొడవే రీజన్ అని ఒప్పుకునే పరిస్థితి. విచిత్రం ఏంటంటే ఈ గొడవలో తమ పాత్ర లేదని దువ్వాడగానీ ఆయనతో ఉంటున్న మహిళగానీ ఎక్కడా దాయడం లేదు. బహిరంగంగానే ఒప్పుకుంటున్నారు. ఇది చట్ట పరిధిలోని అంశం.అక్కడే తేల్చుకుంటామని వాళ్ళు చెబుతున్నారు. అయితే నైతిక విలువల కోణంలో వైసీపీ ఈ గొడవలోకి ఎంట్రీ ఇచ్చింది. ఇంత వరకు బాగానే ఉంది కానీ ఇంతకంటే దారుణమైన అంశాల్లో ఆరోపణలు ఎదుర్కొన్న ఇతర ముఖ్య నేతలపై మాత్రం చర్యలు తీసుకున్న దాఖలాలు పార్టీలో లేకపోవడంపై దువ్వాడ అనుచరులు ప్రశ్నిస్తున్నారు. పార్టీ కీలక నేతల్లో అతిముఖ్యుడైన విజయ సాయిరెడ్డిపై ఎంతటి భయంకరమైన ఆరోపణ వచ్చిందో రెండు తెలుగు రాష్ట్రాలకు తెలియంది కాదు. కానీ దానిపై పార్టీ పెద్దలు ఎవ్వరూ స్పందించలేదు. అందులో పార్టీ నేతల కుట్ర ఉందని ఆయనే స్వయంగా ప్రకటించారు. అయినా కూడా ఎలాంటి చర్యా పార్టీపరంగా తీసుకోలేదు. మొన్నటికి మొన్న అనంతబాబు విషయంలో కూడా పార్టీ స్పందించలేదు. ఆయన వీడియోలు అంటూ సోషల్ మీడియాలో రచ్చ రచ్చ అయింది. అయితే తన వీడియోను మార్ఫింగ్ చేశారని అనంతబాబు వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఈయనపై హత్య కేసు కూడా ఉంది. ఆ విషయాన్ని పార్టీ పెద్దగా పట్టించుకోలేదు. మొదట్లో చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించినా తర్వాత ఆయన పార్టీ అధినేత జగన్ పర్యటనల్లో కనిపించారు. గతంలో అంబటి రాంబాబు, గోరంట్ల మాధవ్, అవంతి శ్రీనివాస్ లాంటి వారి పైనా పెద్దగా చర్యలు తీసుకోలేదు పార్టీ. బాబాయ్ హత్య కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న అవినాష్ రెడ్డికి అయితే స్వయంగా సీఎం హోదాలోనే జగన్ క్లీన్ చిట్ ఇచ్చేశారు. మరి ఇంతమంది ఇన్ని ఆరోపణలు వివాదాలు ఎదుర్కొన్నా వారిపై లేని చర్యలు దువ్వాడపైనే ఎందుకు అన్నది పార్టీ పెద్దలకే తెలియాలి అంటున్నారు దువ్వాడ శ్రీనివాస్ అభిమానులు. అప్పుడెప్పుడో ౹ాఎఃఅ చైర్మన్ హోదాలో ఉన్న సినీ నటుడు పృథ్వీపై ఫోన్ టాక్ వైరల్ ఇష్యూలో చర్యలు తీసుకుంది వైసీపీ. అప్పుడు కూడా ఆయనపై ఎవరూ ఫిర్యాదు చేసింది లేదు. అదంతా బడా నాయకులు తనపై చేసిన కుట్ర అంటారు పృథ్వీ. కానీ నేతలపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు వారిని తాత్కాలికంగా కీలక బాధ్యతల నుంచి పక్కన పెట్టడం అనేది రాజకీయాల్లో మంచి సంప్రదాయమే. కానీ అందరి నేతలకూ ఇది ఒకేలా ఎందుకు వర్తించదు

# టమాటా రైతులకు కన్నీళ్లు

తిరుపతి, ఆగస్టు 27, కొన్ని నెలల కిందట సామాన్య ప్రజలకు చుక్కలు చూపించింది టమాటా ధర. కానీ ఇప్పుడు అమాంతం ధర పడిపోవడంతో రైతులు నేలచూపులు చూస్తున్నారు. పెట్టిన పెట్టుబడి దక్కడం కూడా కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం పంట చేతికి వచ్చే సమయానికి ధర పతనమై రైతులు అప్పుల్లో కూరుకు పోతున్నారు. దీనికి తోడు తెగుళ్ల ప్రభావం దిగుబడులపై చూపుతోంది. గిట్టుబాటు ధర క్రమేపి తగ్గుతోంది. మరోవైపు యార్డుల వద్ద దందా కొనసాగుతోంది. లారీ ఓనర్ల అసోసియేషన్ రవాణా చార్జీలు పెంచడంతో మరింత ఇబ్బందికరంగా మారింది.వాస్తవానికి మే, జూన్ నెలల్లో కిలో టమాట వంద రూపాయలకు ఎగబాకింది. రికార్డు స్థాయిలో ధర పలికింది. దీంతో రైతులు టమాటా పంట సాగును పెంచారు. అయితే తెగుళ్ల బెడదతో దిగుబడి తగ్గింది. సాధారణంగా దిగుబడి తగ్గితే టమాటా కొరత ఏర్పడుతుంది. అప్పుడు ధర పెరుగుతుంది. కానీ ఏపీలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధం.



టమాట దిగుబడి తగ్గినా.. ధర కూడా తగ్గిపోతోంది. అనంతపురం జిల్లాలో అయితే కిలో టమాట పది రూపాయలే పలుకుతుండడం విశేషం.ఏపీలో వింత పరిస్థితి ఉంది.దేశవ్యాప్తంగా టమాటా కొరత నాటికి ఏపీలో ఉత్పత్తులు ఉండడం లేదు. ధర పతనమైనప్పుడు మాత్రం దిగుబడులు అధికంగా ఉంటున్నాయి. చివరకు పంట సేకరణ కూడా గిట్టుబాటుకావడం లేదు. కనీసం సేకరించిన కూలీలకుడబ్బులు ఇచ్చుకునే పరిస్థితి ఉండదు.అందుకే రైతులు రోడ్డు పక్కన టమాటాను పారబోయాల్సిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది.రాయలసీమలో పంట సాగు అధికం. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, చిత్తూరు జిల్లాలో ఎక్కువగా టమాటాను సాగు చేస్తారు. ప్రస్తుతం వర్షాలు కారణంగా దిగుబడులు తగ్గుముఖం పట్టాయి. టమాటా కోతలు, మార్కెట్ కు తరలింపు, రవాణా, ఎగుమతి, దిగుమతి ఖర్చులు లెక్కిస్తే తడిపి మోపెడవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మార్కెట్ యార్డుల వద్ద కమిషన్ల దందా కొనసాగుతోంది. రవాణా విషయంలో సైతం లారీ ఓనర్లు పెడుతున్న షరతులు ఇబ్బందికరంగా మారుతున్నాయి.సాధారణంగా మే, జూన్ లో ధరలు ఆశాజనకంగా ఉంటాయి. అయితే ఆ సమయంలో ఏపీలో పంటలు లేవు. వర్షాలు లేకపోవడంతో పంట చివరి దశకు వచ్చింది. అదే సమయంలో ధర అధికంగా ఉంది. దీంతో రైతులు అధికంగా సాగు చేయడం ప్రారంభించారు. కానీ ఇప్పుడు వర్షాలు పుణ్యమా అని దిగుబడులు తగ్గాయి. అదే సమయంలో చల్లటి వాతావరణం కావడంతో ఇతర రాష్ట్రాల్లో దిగుబడులు పెరిగాయి. దీంతో ధర పతనం అయ్యింది. టమాటా రైతుకు కన్నీళ్లు తప్పడం లేదు

# ఆర్డీవో కార్యాలయాలను ముట్టడించిన సర్పంచులు

నిర్మల్, భైంసా పట్టణంలో ఆర్డీవో కార్యాలయాన్ని సర్పంచులు ముట్టడించారు.నియోజక వర్గ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, బిల్లులను విడుదల చేసిన తర్వాతే గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతే గ్రామపంచాయతీల ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ ఆర్ ఎండ్ బి విశ్రాంతి భవనం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి కార్యాలయం వద్ద బైఠాయించారు. ఆర్డీవో కి వినతి పత్రం అందజేశారు.వారు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతల వారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచుల పాత్ర కీలకమని వారు తెలిపారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపుల్లో గత ప్రభుత్వం, తాజా ప్రభుత్వాలు జాప్యం చేస్తూ సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వారన్నారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించినా కాగితానికే పరిమితమయ్యాయని అన్నారు.బిల్లు రాక సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నామని అన్నారు. ఈమేరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేసిన అనంతరమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా తమ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ సమస్యల పరిష్కరించాలని వారు కోరారు. లేనియెడల త్వరలోనే హైదరాబాదులో ధర్నా చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సుందరయ్య కాలనీకి మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలి..

**మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చిన సిపిఎం నాయకులు...**

**మంచినీటి కనెక్షన్ కుళాయిలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన కమిషనర్....**

**మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయకపోతే ఆందోళన చేపడతాం..**

**సిపిఎం పట్టణ నాయకుడు ముడి యం చిన్ని.**

బద్వేలు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో సర్వేనెంబర్1008. లో నివాసముంటున్న వంద కుటుంబాలకు మంచినీటి కొళాయి కనెక్షన్ ఇవ్వాలని సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య కాలనీ ప్రజలతో కలిసి బద్వేల్ మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ నాయకుడు ముడియం చిన్ని మాట్లాడుతూ.... బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీలో దాదాపు 100 కుటుంబాలు మంచినీటి సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వడంలో గత మున్సిపల్ కమిషనర్ గారు విఫలమయ్యారని అక్కడ ఉన్నటువంటి ప్రజలు మంచినీళ్ల కోసం పొలాలలోకి వెళ్లి నీళ్లు తెచ్చుకున్నటువంటి పరిస్థితి ఏర్పడుతుందని అనేక దఫాలుగా మున్సిపల్ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు సుందరయ్య కాలనీలో దాదాపు 100 కుటుంబాలు పేదలు నివాసం ఉన్నారని పేదలు చందాలు వేసుకొని పైప్ లైన్స్ ఏర్పాటు చేసుకున్నామని కనెక్షన్ ఇవ్వడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పుడు ఇచ్చినటువంటి కమిషనర్ గారైన మా సమస్యను పరిష్కరించి మాకు మంచినీటి కుళాయి కనెక్షన్ ఇప్పించి మాకు నీటి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు ఇప్పుడు ఉన్న మున్సిపల్ కమిషనర్ గారు స్పందించి తక్షణమే సుందరయ్య కాలనీలో ఉన్నటువంటి 100 కుటుంబాలకు పైప్లైన్ తో పాటు కుళాయి కనెక్షన్లు కూడా ఏర్పాటు చేస్తామని మంచినీటి సమస్యను పరిష్కరించి ప్రజలను ఇబ్బందులు పడకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది సుందరయ్య కాలనీకి మంచినీటి కనెక్షన్ ఏర్పాటు చేయకపోతే పేద ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ కే ఆదిల్ మోక్షమ్మ అనంతమ్మ ఖైరుని బి మస్తాన్ బి బాలమ్మ రామలక్ష్మమ్మ ఫాతిమా గంగయ్య గంగాదేవి దేవి బీబీ తదితర కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# టీడీపీ గూటికి ఏలూరు మేయర్ దంపతులు

ఏలూరు, ఆగస్టు 27 (న్యూస్ పల్స్) వైసీపీకి మరో బిగ్ షాక్ తగలనుంది. ఏపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘోర పరాజయం ప్రభావంతో ఆ పార్టీకి వరుసగా దెబ్బలు తగులుతున్నాయి. ఇప్పటికే కీలక నేతలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తాజాగా, ఏలూరు నగర మేయర్ నూర్జహాన్, ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలోకి వచ్చేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.ఏలూరు టీడీపీ ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యంలో ఈనెల 27న ఉండవల్లిలో మంత్రి నారా లోకేశ్ సమక్షంలో చేరుందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. వీరితో పాటు ఏలూరు నగరానికి చెందిన మరో 39 మంది కీలక నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే అందరితో ఎమ్మెల్యే సంప్రదింపులు చేశారు. అయితే మేయర్‌తో పాటు చేరుతారా? తర్వాత చేరుతారా? అనే విషయం తెలియాల్సి ఉంది.మేయర్ నూర్జహాన్, పెదబాబుల రాజకీయ జీవితం టీడీపీతోనే మొదలైంది. 2013లో టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బడేటి బుజ్జి సమక్షంలో వీరు టీడీపీలోకి వచ్చారు. నగర పాలక సంస్థ ఎన్నికల సమయంలో నూర్జహాన్‌ను మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో నూర్జహాన్ విజయం సాధించి మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. తర్వాత జరిగిన పరిణామాల్లో 2019 ఎన్నికల సమయంలో వీరిద్దరూ వైసీపీలోకి వెళ్లారు. దీంతో మరోసారి మేయర్ పదవి వరించింది.ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించడంతో సొంతగూటికి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఒకవేళ మేయర్ టీడీపీలో చేరితే ఏలూరు నగర పాలక సంస్థ టీడీపీ కైవసం చేసుకుంటుందని అందరూ భావిస్తున్నారు. ఈ మేరకు మేయర్ భర్త ఎస్ఎంఆర్ పెదబాబు మాట్లాడారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సమర్థత కలిగిన నాయకులన్నారు. ఎమ్మెల్యే చంటి ఆధ్వర్యంలో నగరాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# టీటీడీ మాజీ చైర్మన్ భూమన, మాజీ ఈవో ధర్మారెడ్డికి విజిలెన్స్ నోటీసులు

**టీటీడీలో వేగవంతంగా విజిలెన్స్ విచారణ**

**వివిధ విభాగాల్లో లావాదేవీలపై ఆరా**

**టెండర్లలో భారీగా ముడుపులు చేతులు మారాయన్న ఆరోపణలు**

తిరుపతి,గత ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో భారీగా అక్రమాలు జరిగాయన్న ఆరోణలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో టీటీడీలోని వివిధ విభాగాల్లో జరిగిన లావాదేవీలపై రెండు నెలలుగా విజిలెన్స్ అధికారులు వివరాలు సేకరించారు. నిబంధనలు అతిక్రమించి నిర్వహించిన పనులు, ఖర్చులు, ఇతర అంశాలపై ఆయా విభాగాల అధికారుల నుండి వివరాలు తీసుకున్నారు.ఇదే క్రమంలో మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డిలకూ నోటీసులు ఇచ్చి వివరణ కోరారు. అలానే అంతకు ముందు చైర్మన్, ఈవోగా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి, జవహర్ రెడ్డిలకు కూడా నోటీసులు జారీ చేసి వివరణ కోరినట్లు సమాచారం. సాధారణంగా టీటీడీలో ప్రతి ఏటా సుమారు రూ.300 కోట్ల వరకూ ఇంజనీరింగ్ పనులకు కేటాయింపులు చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో టెండర్లలో భారీ ముడుపులు చేతులు మారాయన్న విమర్శలు వచ్చాయి. గోవిందరాజస్వామి సత్రాలకు రూ.420 కోట్లు, స్విమ్స్కు రూ.77 కోట్లు, తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో రహదారులు, ఇతర పనులకు నిధుల కేటాయింపుపై విజిలెన్స్ అధికారులు ..ముఖ్య గణాంక అధికారి బాలాజీకి నోటీసులు ఇచ్చి వివరణ కోరారు. టీటీడీలో ఆర్థిక అవకతవకలను ఎందుకు అడ్డుకోలేదో సమాధానం ఇవ్వాలని కోరినట్లు సమాచారం.

## రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏ ఐ ఎస్ ఎఫ్ రిలే నిరాహారదీక్షలు..





కర్నూలు జిల్లా ప్రతినిధి ఆగష్టు 27 విభారె న్యూస్..అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు కర్నూలు నగరంలో ఉన్న ధర్నా చౌక్ వద్ద ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరిగింది.. ఈ రిలే నిరాహార దీక్షలను ఉద్దేశించి మాజీ ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శ్రీరాములు గౌడ్ మాట్లాడారు..

## శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన హుండీ లెక్కింపు వివరాలు...



ఎమ్మిగనూరు ఆగష్టు 27 విభారె న్యూస్..డిప్యూటీ కమిషనర్, కార్యనిర్వహణాధికారి పట్టెనీ గురుప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థానం, ఉరుకుంద 2024 శ్రావణమాసం ఉత్సవాలు సందర్భముగా 7 రోజులకు గాను మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది. ఇందులో నగదు రూపంలో రూ. 1,00,09,030/-లుఅన్నదానం హుండీల నగదు రూ. 6,68,500/-లుమొత్తం కలిపి రూ. 1,06,77,530/-,బంగారం: 8,వెండి: 22 కేజీలు 400 గ్రాములు వచ్చినది. 2024 శ్రావణమాస మహోత్సవాలు సందర్భంగా తేదీ. 5-8-2024 నుండి 27-8-2024 వరకు అనగా 23 రోజులకు గాను ఈ క్రింద తెలిపిన విధముగా హుండీ ద్వారా వచ్చిన వివరములు..తేదీ. 9-8-2024 రూ. 38,70,013/- వెండి వస్తువులు 6 కేజీలు 600 గ్రాములు ,తేదీ. 13-8-2024 రూ. 1,07,72,969/-బంగారు 52 గ్రాములు,వెండి వస్తువులు 19 కేజీలు, 700 గ్రాములు, తేదీ. 20-8-2024 రూ. 1,69,47,637/-వెండి వస్తువులు 27 కేజీలు 150 గ్రాములు,తేదీ. 27-8-2024 రూ. 1,06,77,530/-బంగారం 8 గ్రాములు,వెండి వస్తువులు 22 కేజీలు, 400 గ్రాములు, తేదీ. 5-8-2024 నుంచి 27-8-2024 వరకు అనగా 23రోజులకు గాను మొత్తం రూ. 4,16,66,499/-బంగారం 60 గ్రాములువెండి వస్తువులు 75 కేజీలు 850 గ్రాములు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ చీఫ్ ఫెస్టివల్ అధికారి పాండురంగా రెడ్డి,హుండీ పర్యవేక్షణ అధికారి యస్. వెంకటేష్, ఇన్స్పెక్టర్ ఆదోని, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది,దేవస్థాన పర్యవేక్షకులు,ఇతర సిబ్బంది,కౌతాళం పోలీస్ సిబ్బంది,శ్రీ భ్రమరాంబ సేవాసమితి ఆదోని వారు పాల్గొనియున్నారు.

## గణేష్ ఉత్సవాలకు 5 రోజుల అనుమతి...




విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి: -జూలై 27 డోన్ పట్టణంలో 8 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న వినాయక ఉత్సవాలు జరుపుకునే యువకుల కల నెరవేరనుంది, కులమత బేధాలు లేకుండా యువత ఉత్సాహంగా జరుపుకునే గణేష్ ఉత్సవాలను 3 రోజుల నుండి 5 రోజుల వరకు జరుపుకోవడానికి గణేష్ కమిటీ అధ్యక్షులు ఫణి రాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డిఒప్పు కోవడం జరిగింది. అలాగేడీఎస్పీ శ్రీనివాసులు ని కలిసి కమిటీ తరుపున ఇచ్చిన వినతి పత్రానికి డీఎస్పీ కూడా 5 రోజులకు సానుకూలం గా స్పందించారని గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కోట్రికె ఫణిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## 100 పడకల ఆసుపత్రిగా ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తా... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





ఆళ్లగడ్డ ప్రతినిధి ఆగస్టు 27 విభారె న్యూస్ :- ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఉన్న పాలకులు ఆసుపత్రిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆసుపత్రికి వచ్చి ఇక్కడ కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో వెంటనే నిధులు మంజూరు చేయించి ఆసుపత్రిలో అదనపు గదులు, ఐసీయూ లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్ జనరల్ వార్డ్ సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో జనరేటర్ సౌకర్యం కూడా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిన వెంటనే జనరేటర్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాత, డాక్టర్ వసంత, ఆరోగ్య విస్తరణ అధికారి వంగల దస్తగిరి రెడ్డి ఎంపీడీవో మహబూబ్ ఖాన్, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ జాతీయ అవార్డు అందుకున్న వాసవి మాత ముద్దుబిడ్డ శ్రీనాథ్ గుప్త...




ఆదోని ఆగస్టు 27 విభారె న్యూస్..ఆదోని పట్టణానికి చెందిన సంఘ సేవకుడు, సామాజిక కార్యకర్త వంకదార శ్రీనాథ్ గుప్త ఎన్టీఆర్ జాతీయ అవార్డును అందుకున్నారు. సోమవారం విజయవాడలో మదర్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ (హైదరాబాద్) అధ్యక్షుడు సూర్యనారాయణ రాజు, సొసైటీ చైర్మన్ మల్లాది ప్రసాద్ రావులు అందజేశారు. ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా), ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ (వామ్) కు ఆయన అధ్యక్షుడిగా ఉన్నారు. ఈ అవార్డుతో తన బాధ్యత మరింత పెరిగిందని శ్రీనాథ్ గుప్త తెలిపారు. అవార్డు అందుకున్న శ్రీనాథ్ గుప్తకు ఎమ్మిగనూరు ఆర్యవైశ్య సంఘము, అవోపా సంఘము తదితరులు అందరూ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు..

## పేరుకేమో గ్రేడ్ వన్ మున్సిపాలిటీ - కాలనీలలో పడకేసిన కనీస సౌకర్యాలు...

ఎమ్మిగనూరు ఆగష్టు 27 విభారె న్యూస్..ఎమ్మిగనూరు గ్రేడ్ వన్ మున్సిపాలిటీలో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కరువాయాయని,తక్షణమే శివారు ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సిపిఐ, ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ ఎఫ్ ఐ డబ్లు(పట్టణ సమితుల ఆధ్వర్యంలో మంగళవారం రోజున పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శిజి. రంగన్నసిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్,మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఈరమ్మ, మాట్లాడుతూ ఎమ్మిగనూరు మున్సిపాలిటీకి పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు చెల్లిస్తున్న ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారని వారు తెలిపారు. పట్టణ అభివృద్ధి అంటే చెట్లు నాటడం,కలర్ లైట్లు వేయడం,కాదని శివారు ప్రాంతల అయినా సంజీవి నగర్,రాఘవేంద్ర కాలనీ,లక్ష్మీపేట,మిలిటరీ కాలనీ,శివన్న నగర్,మైనారిటీ కాలనీ,ఎస్సీ కాలనీ,చంద్రయ్య కొట్టాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు,తాగునీటి పైప్ లైన్లు,విద్యుత్ స్తంభాలు లేక కాలనీ ప్రజలు మానసిక శోభ అనుభవిస్తున్నారని,ముఖ్యంగా వర్షం వస్తే ఆ ప్రాంతాల మొత్తం బురదమయం అవుతుందని,ఇలాంటి సమస్యలు ఉంటే పట్టణ అభివృద్ధి ఎక్కడ జరిగిందని వారు తెలిపారు. పలు కాలనీల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించినప్పుడే పట్టణ అభివృద్ధి అవుతుందని వారు తెలిపారు. మున్సిపాలిటీ నిధులను మంచినీళ్ మాదిరిగా ఖర్చు చేస్తున్నారని,ఆ ఖర్చులు తగ్గించి శివారు ప్రాంతాల మౌలిక సదుపాయాలకు ఖర్చు చేస్తే బాగుంటుందని వారు తెలిపారు. గతంలో మున్సిపల్ అధికారులు కేవలం ప్రజాప్రతినిధులు ఇళ్ల ముందు మాత్రమే సీసీ రోడ్లు వేసి,ప్రసన్నం చేసుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణమే శివారు ప్రాంతాలపై దృష్టి పెట్టి ఆ కాలనీల ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం అనేక సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని మున్సిపల్ కమిషనర్ కి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు దాదావలి,కేసి. జబ్బర్, తిమ్మ గురుడు,వీరేష్ మాలిక్,మల్లికార్జున గౌడ్, రాము,జయరాం,హనుమంతు, ఇస్మాయిల్,రామాంజనేయులు, సుంకన్న,నరసింహులు, కాజా,గోపాల్,నరసింహ, వీరాంజిగౌడ్,వీరేంద్ర, నారాయణ,శంకర్, శ్రీరామ్, భాష,నాగప్ప,బాలు,మహిళా సమాఖ్య నాయకురాళ్లు హసీనా,జుబేదా, పర్వీన్,సుజాత,నాగివేనమ్మ వాణి,లక్ష్మి,పద్మ,అంజనమ్మ మునెమ్మ,వెంకటలక్ష్మి, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు








## త్వరలో జిల్లాలో గ్రామ రెవెన్యూ సదస్సులు

**జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి**
**ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఆదివారం ఉదయం 5.30 గంటల నుంచి పంపిణీ చేయాలి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**





శ్రీ సత్య సాయి జిల్లా ఆగస్టు 27 (ఆంధ్ర రేఖ జిల్లా బ్యూరో)త్వరలో జిల్లాలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అందుకు సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చేతన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారుల ను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి రెవిన్యూ సదస్సులు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, డిడబ్ల్యూఎంఏ పనులు, సీజన్లు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, జిల్లా పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు, సంబంధిత ఆర్డీవోలకు, ఎమ్మార్వోలకు, ఎంపీడీవోలకు, మున్సిపల్ కమిషనర్లకు, ఇఓపిఆర్డీలకు దిశా దశ నిర్దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఇన్చార్జి డిఆర్ఓ మరియు పుట్టపర్తి ఆర్డిఓ భాగ్య రేఖ, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, డి డబ్ల్యూ ఎం ఏ పిడి విజయేంద్ర ప్రసాద్, డిపిఓ విజయ్ కుమార్, గ్రామ వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలోసున్నితమైన భూసమస్యలపై సదస్సులు నిర్వహిస్తున్నందున సంబంధిత రెవెన్యూ అధికారులు కార్యాచరణ ప్రణాళికలకు సిద్ధం చేయాలని తెలిపారుప్రజల వద్దకే పాలన' తరహాలో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో త్వరలో తేదీలు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. సదస్సుల్లో ఏం చేస్తారంటే..గ్రామ రెవెన్యూ సదస్సుకు రెండు రోజుల ముందే ప్రభుత్వం గ్రామ రెవెన్యూ మ్యాప్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తుంది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల మ్యాప్‌లను ప్రకటిస్తుంది. సదస్సులకు రెవెన్యూ, రిజిస్ట్రేషన్, అటవీ, దేవదాయ, వక్ఫ్ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు హాజరవుతారు. భూ కొలతల్లో తేడాలు, సర్వేనెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే జరిగిన గ్రామాల్లో రైతులకు ఇచ్చిన రికార్డుల్లో నమోదైన తప్పులు, పరిశీలిస్తారు. ప్రజా వేదికలలో వచ్చిన వినతులలో ఎన్ని పరిష్కరించారు ఎన్ని వివిధ దేశాలలో ఉన్నాయో ప్రతిరోజు డిఆర్ఓ ఆధ్వర్యంలో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించాలని తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు అగ్రగాముగా ఉండాలని తెలిపారు. ప్రతిరోజు ఎంపీడీవోలు ఉపాధి పనులను ఎలా అమలు చేయుచున్నారు క్షేత్రస్థాయిలో పరిశీలించి జరిగే పనులను జియో టాగ్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 70శాతం మేరకే పనులు చేపట్టారని తెలిపారు. ధర్మవరం, ముదుగుబ్బ ప్రాంతాలలో సుమారు 5000 ఎకరాలు గుంతలు తవే కార్యక్రమం పనులు చేపట్టాలని తెలిపారు, అమడుగురు, పుట్టపర్తి, నల్లమాడ, లేపాక్షి, చిలమత్తూరు, తదితర మండలాలలో ఉపాధి పనులు అధిక సంఖ్యలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. జిల్లా పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగే శానిటేషన్ కు సంబంధించిన పనులను పి ఆర్ 1 వెబ్సైట్ నందు త్వరితగతిన నమోదు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు డిపిఓ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టవలసిన పనులు పురోగతిలో ఎలా ఉన్నాయో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సంబంధిత అధికారులు దిశ దశ నిర్దేశాలు జారీ చేయవలెనని తెలిపారు. గ్రామాలలో ఈ ఓ పి ఆర్ డి లు క్షేత్రస్థాయిలో తిరిగి పలు అభివృద్ధి ఎలా జరుగుతున్నాయో పరిశీలించాలని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం సెప్టెంబర్ నెల ఒకటో తేదీ ఆదివారం సందర్భంగా ఆయా బ్యాంకుల నుంచి శనివారం లోపల నగదును తెచ్చుకొని ఆదివారం ఉదయం 5.30 గంటల నుండి వివిధ పింఛన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని డి ఆర్ డి ఏ పిడిని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో పొరపాట్లు కు తావులేని విధంగా క్షేత్రస్థాయిలో అన్ని విధాలుగా విచారించిన తరువాతే జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190